RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 98 పేజీలు - 08 శుక్రవారం 06 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ
# కేబినెట్ సబ్ కమిటీ

**కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి**

**గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు**

**2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు**

**ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం**

**కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం**





**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 5 :** తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు.కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటిరెడ్డి మిగతా2లో...

## రెండు రాజ్యసభ స్థానాలకు
# కాంగ్రెస్ నామినేషన్

**అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ పత్రాల దాఖలు**

సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన నరేందర్ రెడ్డికి దక్కిన అవకాశం

అసెంబ్లీలో కాంగ్రెస్‌కు పూర్తి బలం.. ఏకగ్రీవ ఎన్నిక లాంఛనమే

ఈ నెల 16న ఎన్నికలు.. నామినేషన్లకు నేడే చివరి రోజు



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 5:** తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఇవాళ నామినేషన్లు దాఖలు చేశారు. శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు నాయకత్వంలో వీరు తెలంగాణ అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. మిగతాది 2లో...



# ముగిసిన నితీశ్ శకం

**రాజ్యసభకు నామినేషన్ వేసిన నితీశ్ కుమార్**

**బీహార్ సీఎం పదవిని చేపట్టబోతున్న బీజేపీ!**

**సీఎం రేసులో సామ్రాట్ , నిత్యానంద , దిలీప్ జైశ్వాల్**

**తొలి అక్షరం/పాట్నా,మార్చి 5:** బీహార్ రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రిగా చక్రం తిప్పిన నితీశ్ కుమార్, రాష్ట్ర రాజకీయాల నుంచి తప్పుకుని జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేయడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నారు. మిగతా2లో...

## తెలంగాణలో
# భానుడి భగభగ...



**ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు**

**పెరుగుతున్న పగటిపూట ఉష్ణోగ్రతలు**

**ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు**

**వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచన**

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 5:** తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగతో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో మిగతా2లో......

# మూసీ పేరుతో దోపిడీ

**బీఆర్ఎస్ హయాంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామన్న కేటీఆర్**

**ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని నిరూపించామన్న కేటీఆర్**

**సుందరీకరణ పనులు తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని సవాల్**



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 5 :** విధ్వంసం చేయకుండా, ఎవరి ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేయవచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మిగతా2లో...

# తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

**తెలంగాణలో 14 నుంచి, ఎపిలో 16 నుంచి పరీక్షలు**

**వాట్సాప్ ద్వారా హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం**



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 5 :** తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్-ఎస్‌సీ బోర్డులు మిగతా2లో...

# చర్చలు, దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం

**ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు**

**ఉగ్రవాద నిర్మూలనే ఇరువురి ఉమ్మడి లక్ష్యం అని ప్రకటన**

**వలసలు, మొబిలిటీపై భారత్, ఫిన్లాండ్ కీలక ఒప్పందం**

**విద్యా రంగంలో పరస్పర సహకారానికి నిర్ణయం**



**తొలి అక్షరం/న్యూ ఢిల్లీ,మార్చి 5 :** ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్ మరోసారి శాంతి మంత్రం జపించింది. కేవలం సైనిక చర్యలతో ఏ సమస్యా పరిష్కారం కాదని, చర్చలు, దౌత్యమే సరైన మార్గమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గురువారం నాడు ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు.

మిగతా2లో...

## కుటుంబ నియంత్రణ నుంచి
# జనాభా పెరుగదల లక్ష్యం

**దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు**


**రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదు**

**2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు**

**ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారికి ప్రభుత్వం ప్రోత్సాహం**

**పాపులేషన్ పాలసీపై చర్చ జరగాలి**

**అసెంబ్లీలో డ్రాఫ్ట్ ప్రవేశ పెట్టిన సిఎం చంద్రబాబు**



**తొలి అక్షరం/అమరావతి,మార్చి 5 :** జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ లాంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని.. భారత్‌తో పాటు ఏపీ లాంటి రాష్ట్రాల్లోన్రూ ఈ తరహా పరిస్థితే నెలకొందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ 1.5గా ఉందని.. 1993లో ఇది 3.0గా నమోదైందని సీఎం వివరించారు. టీఎఫ్ఆర్ వేగంగా తగ్గితే పని చేసే వయస్సులో ఉన్నవారి సంఖ్య గణనీయంగా తగ్గి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఆర్థిక వ్యవస్థకు నష్టం మిగతా2లో...



2లో

## టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు
# చేరిన భారత్...

- బెతెల్ మెరుపు సెంచరీ వృథా
- ముంబై వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన సెమీఫైనల్లో భారత్ విజయం
- మొదట బ్యాటింగ్ చేసి 253 పరుగుల భారీ స్కోరు సాధించిన టీమిండియా
- భారత్ తరపున సంజు శాంసన్, ఇంగ్లండ్ తరపున బెతెల్ మెరుపు ఇన్నింగ్స్
- ఆఖరి ఓవర్లో ఉత్కంఠ నడుమ 7 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి

## తెలంగాణలో భానుడి భగభగ...

(మొదటి పేజీ తరువాయి)

అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ములుగు, ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కుమురంభీమ్, నాగర్ కర్నూలు, నిజామాబాద్ తదితర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సిద్దిపేట తదితర జిల్లాల్లో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# ముగిసిన నితీశ్ శకం



(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో, బీహార్ తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే చర్చ పెద్ద ఎత్తున జరుగుతోంది.
ప్రస్తుత అంచనాల ప్రకారం, కొత్త ప్రభుత్వంలో బీజేపీ ముఖ్యమంత్రి పదవిని దక్కించుకోనుంది. ఈ రేసులో ప్రధానంగా ముగ్గురు నేతల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వారు ఎవరంటే...?
సామ్రాట్ చౌదరి: ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి సీఎం రేసులో అందరికంటే ముందున్నారు. ఓబీసీ (కుష్వాహా) సామాజికవర్గానికి చెందిన ఆయనకు పార్టీలో, ప్రభుత్వంలో పట్టు ఉండటం ప్లస్ పాయింట్.నిత్యానంద రాయ్: కేంద్ర మంత్రిగా ఉన్న నిత్యానంద రాయ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. యాదవ సామాజికవర్గానికి చెందిన ఈయనను సీఎంగా చేయడం ద్వారా, ఆర్జేడీ (తేజస్వి యాదవ్) ఓటు బ్యాంకుకు గండి కొట్టాలని బీజేపీ భావిస్తోంది. అమిత్ షాతో నిత్యానంద రాయ్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.దిలీప్ జైశ్వాల్: బీహార్ మంత్రి దిలీప్ జైశ్వాల్ పేరు కూడా పరిశీలనలో ఉంది. వైశ్య సామాజికవర్గానికి చెందిన ఈయనకు పార్టీ అధిష్ఠానం వద్ద మంచి గుర్తింపు ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు. తెలంగాణలో విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్ , ఏపీ విద్యార్థులు వాట్సాప్‌లో హాల్ టికెట్లు పొందవచ్చు. ఇక ఏపీ విద్యార్థులు మనమిత్ర (వాట్సాప్ నంబర్ 9552300009) లేదా లీప్ యాప్ ద్వారా.. అలాగే తెలంగాణ విద్యార్థులు వాట్సప్ నంబర్ (8096958096) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలా కుదరకుంటే.. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద నుంచి కూడా ఈ పరీక్ష హాల్ టికెట్లను విద్యార్థులు పొందవచ్చు. తెలంగాణ అభ్యర్థులు 8096958096 వాట్సప్ నంబర్‌కు హాయ్ అని సందేశం చేయగానే మీ ఫోన్‌కి వెల్‌కమ్‌టూ మీ సేవ అని వస్తుంది. చాట్‌లో టైప్ చేసి మెసేజ్ చేయండి. మీ మొబైల్‌కు ఒక లింక్ వస్తుంది. ఆ లింక్‌ను ఓపెన్ చేసి జిల్లా, పాఠశాల పేరును ఎంచుకోండి.
విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్‌టికెట్ మీ ఫోన్‌లోనే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోండి. ఏపీలో వాట్సప్‌లో డౌన్‌లోడ్ ఇలా.. మీ ఫోన్‌లో 552300009 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలి. సర్వీస్ సెలక్షన్ అనే ఆప్షన్ వస్తుంది. ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంచుకోండి.అక్కడ ఎస్ఎస్సీ హాల్‌టికెట్ అనే ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అప్లికేషన్ నంబర్/ చైల్డ్ ఐడీతోపాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాలి. రెగ్యులర్/ప్రైవేట్/ ఓఎస్ఎస్-సీ రెగ్యులర్/ఒకేషనల్‌లలో మీకు సంబంధించిన కేటగిరీని ఎంచుకొని కన్‌ఫర్మ్ చేయాలి. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు హాల్‌టికెట్ మీ వాట్సప్ నంబర్‌కే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోవాలని సూచించారు.

## టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరిన భారత్...




**తొలి అక్షరం/ముంబై, మార్చి 5 :** ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఐసీసీ పురుషుల టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్లో పరుగుల వరద పారింది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన ఈ హైస్కోరింగ్ సమరంలో ఇంగ్లండ్‌పై భారత్ 7 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్ లోకి ప్రవేశించింది. ఇంగ్లండ్ బ్యాటర్ జాకబ్ బెతెల్ (105) వీరోచిత సెంచరీతో పోరాడినప్పటికీ, ఆఖరి ఓవర్లో రనౌట్ రూపంలో వెనుతిరగడంతో ఇంగ్లండ్ ఆశలు ఆవిరయ్యాయి.254 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (5), కెప్టెన్ బట్లర్ (25), హ్యారీ బ్రూక్ (7) త్వరగానే పెవిలియన్ చేరారు. ఈ దశలో జాకబ్ బెతెల్ ఒంటరి పోరాటం చేశాడు. భారత బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 48 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 105 పరుగులు చేసి మ్యాచ్ ను మలుపు తిప్పాడు. అతనికి విల్ జాక్స్ (35) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి దూకుడుతో ఒకానొక దశలో ఇంగ్లండ్ గెలిచేలా కనిపించింది. అయితే ఆఖరి ఓవర్లో ఇంగ్లండ్ విజయానికి 30 పరుగులు అవసరం కాగా, శివమ్ దూబే బౌలింగ్‌కు దిగాడు. మొదటి బంతికే డేంజర్ మ్యాన్ బెతెల్ రనౌట్ కావడంతో మ్యాచ్ భారత్ వైపు తిరిగింది. జోఫ్రా ఆర్చర్ చివర్లో వరుసగా మూడు సిక్సర్లు బాదినప్పటికీ, అప్పటికే ఆలస్యం కావడంతో ఇంగ్లండ్ 246 పరుగులకే పరిమితమైంది. మొత్తమ్మీద ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 246 పరుగులు చేసింది. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా 2 వికెట్లు తీయగా, బుమ్రా, అర్ష్‌దీప్, అక్షర్, వరుణ్ తలో వికెట్ పడగొట్టారు. అంతకుముందు, టాస్ గెలిచిన ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకోగా, భారత బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఓపెనర్ సంజు శాంసన్ ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 42 బంతుల్లోనే 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 89 పరుగులు చేసి ఇన్నింగ్స్ కు గట్టి పునాది వేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ (39), శివమ్ దూబే (43) దూకుడుగా ఆడగా, చివర్లో తిలక్ వర్మ (7 బంతుల్లో 21), హార్దిక్ పాండ్యా (27) మెరుపులతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఆర్చర్ 61 పరుగులు సమర్పించుకోగా, జాక్స్, రషీద్ చెరో రెండు వికెట్లు తీశారు.ఈ విజయంతో భారత్ టైటిల్ పోరుకు సిద్ధమైంది. టీ20 ప్రపంచకప్ లో టీమిండియా వరుసగా రెండోసారి ఫైనల్ చేరింది. 2024లో టీమిండియా ఛాంపియన్ గా నిలవడం తెలిసిందే. ఇక, టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా.... న్యూజిలాండ్ తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ టైటిల్ సమరం మార్చి 8న అహ్మదాబాద్‌లో జరగనుంది.

# చర్చలు, దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో నెలకొన్న ఘర్షణలను ముగించేందుకు జరిగే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ హామీ ఇచ్చారు. చట్టం, న్యాయం, ప్రజాస్వామ్య విలువలపై భారత్, ఫిన్లాండ్‌లకు ఒకే రకమైన అభిప్రాయం ఉందని ఆయన తెలిపారు.
ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లోనూ నిర్మూలించడమే తమ ఉమ్మడి లక్ష్యమని మోదీ పేర్కొన్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ 'ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్' పూర్తి చేయడాన్ని ప్రస్తావిస్తూ మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మీరు ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్ పూర్తి చేశారు.. మీలాంటి శక్తివంతమైన నాయకత్వంతో భారత్, ఫిన్లాండ్ కూడా ఇన్నోవేషన్, డిజిటల్, సస్టైనబిలిటీ అనే కొత్త 'ట్రయాథ్లాన్'ను సాధిస్తాయని నాకు నమ్మకం ఉంది" అని మోదీ చమత్కరించారు.

**కొత్త శకంలో భారత్-యూరప్ బంధం**

ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి మధ్య ఉందని, ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచంలోని రెండు పెద్ద దౌత్య శక్తులైన భారత్, యూరప్ మధ్య సంబంధాలు స్వర్ణయుగంలోకి ప్రవేశిస్తున్నాయని ఆయన అభివర్ణించారు. 2026 ప్రారంభంలో కుదిరిన చారిత్రాత్మక 'ఇండియా-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' గురించి ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఒప్పందం ద్వారా భారత్, ఫిన్లాండ్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక సహకారం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**కీలక ఒప్పందాలపై సంతకాలు**

ఇరు దేశాల మధ్య ఆవిష్కరణల వ్యవస్థను అనుసంధానించేందుకు సమగ్ర 'మైగ్రేషన్ అండ్ మొబిలిటీ' (వలసలు మరియు రాకపోకల) ఒప్పందంపై సంతకాలు చేసినట్లు ప్రధాని ప్రకటించారు. భారతీయ విద్యార్థులకు, ప్రతిభావంతులకు ఫిన్లాండ్ ఇప్పుడు ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా మారుతోందన్నారు. ఈ ఒప్పందం వల్ల ఇరు దేశాల మధ్య పరిశోధనలు, స్టార్టప్ సహకారం మరింత బలపడుతుందని తెలిపారు. విద్యా రంగంలో ఫిన్లాండ్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడిన మోదీ.. ఉపాధ్యాయ శిక్షణ, స్కూల్-టు-స్కూల్ భాగస్వామ్యం, భవిష్యత్ విద్యా విధానాలపై సహకారాన్ని విస్తరించుకోవడానికి అంగీకరించినట్లు వెల్లడించారు. నార్డిక్ ప్రాంతంలో ఫిన్లాండ్ భారత్‌కు ముఖ్యమైన భాగస్వామి అని, ఆర్కిటిక్, ధృవ ప్రాంతాల పరిశోధనల్లోనూ తమ సహకారం కొనసాగుతుందని మోదీ స్పష్టం చేశారు.

# రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

అంతకుముందు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఈ ఇద్దరి పేర్లను అధికారికంగా ప్రకటించింది. జాతీయ స్థాయిలో పార్టీకి న్యాయపరమైన అంశాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి కాంగ్రెస్ అధిష్ఠానం మరోసారి అవకాశం కల్పించింది. ఆయన వాగ్ధాటి, పార్లమెంటులో చురుకైన పాత్ర పార్టీకి ఆస్తిగా భావిస్తోంది. ఇక, రెండో అభ్యర్థిగా పలువురు సీనియర్ నేతల పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, అధిష్ఠానం మాత్రం సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ఆయన సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి వైపు మొగ్గు చూపింది.
ప్రస్తుతం సిట్టింగ్ సభ్యులుగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ, కేఆర్ సురేశ్ రెడ్డిల పదవీకాలం ఏప్రిల్ 9తో ముగియనుండటంతో ఈ ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024లో కాంగ్రెస్‌లో చేరిన కె. కేశవరావు రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి సింఘ్వీ ఎన్నికైన విషయం తెలిసిందే. ఇక, కేఆర్ సురేశ్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్నారు.
ఈ నెల 16న రాజ్యసభ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు ఇవాళే చివరి రోజు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. 119 మంది సభ్యులున్న తెలంగాణ అసెంబ్లీలో రెండు స్థానాలను గెలుచుకోవడానికి అవసరమైన సంఖ్యాబలం అధికార కాంగ్రెస్ పార్టీకి ఉంది. కాంగ్రెస్‌కు 66 మంది ఎమ్మెల్యేలు ఉండగా, మిత్రపక్షం సీపీఐకి ఒక సభ్యుడు ఉన్నారు. కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా భావించే ఎంఐఎంకు ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. మరోవైపు బీఆర్ఎస్‌కు అధికారికంగా 37 మంది సభ్యులు ఉన్నప్పటికీ, వారిలో దాదాపు 10 మంది 2024లోనే కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సంఖ్యాబలం దృష్ట్యా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు లాంఛనప్రాయమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది.
2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు.
పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని శుద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకుండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారుపల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని



ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమేనని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం అని కేటీఆర్ అన్నారు. కెటిఆర్ వెంట మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు ఉన్నారు.

# కుటుంబ నియంత్రణ నుంచి జనాభా పెరుగదల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. ఏపీ శాసనసభలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీకి అత్యంత కీలకమైన పాలసీని శాసనసభలో ప్రకటించారు. ఇప్పటి వరకు ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చామని.. ఇకపై పాపులేషన్ కేర్ వైపు దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం డ్రాఫ్ట్ పాలసీని శాసనసభలో ప్రవేశపెట్టి ప్రజల ముందు ఉంచుతున్నామని వివరించారు. దీనిపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని సీఎం తెలిపారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు ఉంటారని అన్నారు. మహిళల లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగానే ఉంటుందని.. ఇది 59 శాతానికి చేరితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం ఐదు అంచెల లైఫ్ సైకిల్ విధానాన్ని అమలు చేయాల్సి ఉందన్నారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని లాంటివి ఐదు పిల్లర్లుగా పనిచేస్తాయన్నారు. మహిళల గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి దశలో ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. పిల్లలు లేక ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని.. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి, సబ్సిడీపై పీపీపీ మోడల్‌లో ఐవీఎఫ్(ఎ÷ఎఈ) సేవలు అందించాలని యోచిస్తున్నామని అన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజీ గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తగ్గించే చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 10 మంది చిన్నారులు ఉన్న చోట చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ క్యాబ్స్ అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాల్లో కొత్త వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. మూడో సంతానం, ఆపై జననాలకు తల్లులకు 12 నెలల పేరెంటల్ లీవ్, తండ్రులకు 2 నెలల పెటర్నల్ లీవ్ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని అన్నారు. త్వరలో 'తల్లిదండ్రుల సమాన బాధ్యత' పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహిస్తామని సీఎం తెలిపారు. 2047 నాటికి ఏపీలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తూ, ప్రతి జిల్లాలో వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు సీఎం. 175 సీహెచ్‌సీలలో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తామని తెలిపారు.

# చీకటి ఒప్పందాల నాయకులను సస్పెండ్ చేయాలి

**● మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి కారణమయ్యారు ● కాకిరాల, కిశోర్ రెడ్డిల తీరుపై డాక్టర్ సోమేశ్వరరావు ధ్వజం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 5:** కాంగ్రెస్ లో కొనసాగుతున్నట్లు నటిస్తూ బీఆర్ఎస్ పార్టీతో చీకటి స్నేహం చేస్తున్న నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని డాక్టర్ సోమేశ్వరరావు నివాసంలో గురువారం కాంగ్రెస్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు వారి ఓటమికి గల కారణాలను వెల్లడించారు.ఈ సందర్భంగా డాక్టర్ సోమేశ్వర రావు మాట్లాడుతూ.తొర్రూరు మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలో నిలిచి శక్తి వంచన లేకుండా పోరాడామని, ఇరువురు పార్టీ ద్రోహులు బీ ఆర్ ఎస్ తో కుమ్మక్కై పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీ పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు దృష్టి సారించడంతో నియోజకవర్గంలో ఎలాంటి భూ, ఇసుక, పోలీస్ సెటిల్మెంట్లు, ఇతర దందాలు జరగడంలేదన్నారు. దందాలకు, అక్రమ వసూళ్లకు, సెటిల్మెంట్లకు కేరాఫ్ గా నిలిచే ఇరువురు నాయకులకు అది మింగుడు పడలేదన్నారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని బలహీనపరిస్తేనే తమకు అడ్డు ఉండదని భావించి ప్రతిపక్షంతో చేతులు కలిపి ఎన్నికల్లో అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారని స్పష్టం చేశారు.ముమ్మాటికీ కాకిరాల హరిప్రసాద్, రామ సహాయం కిషోర్ రెడ్డిలది ద్రోహ చరిత్ర అని, అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు.. వారి రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట అని దుయ్యబట్టారు. ద్రోహ బుద్ధి అనేది వారి డీఎన్ఏలోనే ఉందన్నారు. బీ ఆర్ ఎస్ కు కొమ్ముకాస్తూ, కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కుట్రలు చేసినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో తొమ్మిది స్థానాల్లో, పంచాయతీ ఎన్నికల్లో 7 స్థానాల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి కాకిరాల, కిషోర్ రెడ్డి లే కారణమన్నారు.వారికి బాధ్యత అప్పగించిన వార్డుల్లో, ఇతర వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించారన్నారు. వారి తీరు వల్ల పార్టీకి జరుగుతున్న నష్టం పై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలకు వివరించామన్నారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను సర్పంచులుగా నిలిపి గెలిపించారని, వారిని కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులుగా చూపించే ప్రయత్నం చేశారన్నారు. మున్సిపల్ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కారణమైన రామ సహాయం కిషోర్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్ లను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు.దీనిపై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.వారు పార్టీలో ఉండటం వల్ల పార్టీకి లాభం జరగకపోగా నష్టం ఎక్కువగా జరుగుతోందని, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో హరి ప్రసాద్, కిషోర్ రెడ్డిలకు సంబంధాలు ఉన్నాయన్నారు.వీరు పెట్టిన అభ్యర్థులకు దయాకర్ రావు మద్దతు పలికాడని, దానికి సంబంధించిన వీడియో ఆధారాలు మా దగ్గర ఉన్నాయన్నారు. కాంగ్రెస్ మహిళ నాయకురాలు పంజా కల్పన మాట్లాడుతూ కాకిరాల,కిషోర్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని, అలాంటి నమ్మకద్రోహులను పార్టీ నుండి తరిమి కాంగ్రెస్ ను కాపాడుకోవాలన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు నిలబెట్టిన అభ్యర్థులను ఓడిస్తామని తమతో పలుసార్లు చెప్పారని, వారు ఈనాడు పార్టీ కోసం పనిచేయలేదని, ఇలాంటి చీడపురుగులను పార్టీ నుండి తరిమివేయాలని అధిష్టానాన్ని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జలగం శ్రీనివాస్, చెవిటి సధాకర్, చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, సురేందర్ రాజు, జాటోత్ రవి నాయక్, వెంకన్న యాదవ్, వెన్నెం సోమిరెడ్డి, గూడెల్లి రామచంద్రయ్య, మోకాటి వెంకన్న, ధర్మారపు కిరణ్, వెంకట్ రెడ్డి, జిలుకర సురేందర్, తూర్పాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండుగ రోజు విషాద ఘటన

**● కాలవలో పడి యువకుడు మృతి**



**తొలి అక్షరం/ఏన్కూర్ మార్చి 5:** మండలంలో హోలీ పండుగ సందర్భంగా జరిగిన విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మండలానికి చెందిన మల్లు రామకోటి కుమారుడు మల్లు సాయి 30 ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడు.స్థానిక ఎస్సై సంధ్య తెలిపిన వివరాల ప్రకారం, హోలీ పండుగ సందర్భంగా స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన సాయి, ఏన్కూరు పరిసర ప్రాంతంలోని కాలువలో దిగిన సమయంలో జారి నీటిలో మునిగిపోయాడు. అక్కడున్న వారు వెంటనే బయటకు తీసే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై సంధ్య తెలిపారు. సాయికు మూడు నెలల క్రితమే వివాహం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పెళ్లి పారాణి పోకముందే ఈ విషాదం చోటుచేసుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.హోలీ వంటి పండుగల సందర్భంగా నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు ప్రజలకు సూచించారు

# ఈనెల 7న ఉపన్యాస పోటీలు

**● కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాములు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 5:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్2026 పేరిట ఈనెల 7న కళాశాలలో జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాములు తెలిపారు.గురువారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ లూనావత్ వాల్య నాయక్ తో కలిసి ప్రిన్సిపాల్, అధ్యాపకులు పోటీల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రాములు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ వాల్యా నాయక్ లు మాట్లాడుతూ 50 సంవత్సరాల కాలంలో అత్యవసర పరిస్థితి, భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు అనే అంశంపై 3 నిమిషాల ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 01-09-2025 నాటికి 1825 సంవత్సరాల వయస్సు గల యువత పాల్గొనడానికి అర్హులని తెలిపారు.మై భారత్ పోర్టల్లో నమోదు చేసుకుని, సూచించిన లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,ఉపన్యాస పోటీల్లో ప్రతిభకనబరిచిన పది మందిని ఈనెల 17 నుంచి 20 వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని, అక్కడ ఎంపికైనవారు ఈనెల 28 నుంచి 30 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.ఇతర వివరాలకు 9618528643 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

# భయాన్ని వీడి పరీక్షలకు హాజరు కావాలి





**తొలి అక్షరం/ మేడిపల్లి/ మార్చి05:** పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, భయం లేకుండా పరీక్షలకు హాజరుకావాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఆర్ వి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తుంగతుర్తి రవి అన్నారు.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్,9వ డివిజన్ మేడిపల్లి మరియు 10వ డివిజన్ పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లతో పాటు పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పదో తరగతి అనేది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే తొలి మెట్టని, ఈ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని అన్నారు .పరీక్షల పట్ల భయం వీడి, పూర్తి ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు.పేద విద్యార్థులకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే ఆర్.వి ఫౌండేషన్ ద్వారా ఈ చిన్న సహాయం అందిస్తున్నామని, భవిష్యత్తులో విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించి, తమ తల్లిదండ్రులకు మరియు గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# డ్రై ఫ్రూట్ షాప్‌ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ సభ్యులు ఘటిక అజయ్ కుమార్



**తొలి అక్షరం/నెక్కొండ మార్చ్ 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రాపోలు లక్ష్మణ్ డ్రై ఫ్రూట్స్ మరియు ఫ్రూట్,వెజిటెబుల్ షాప్ ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్ మాజీ ట్రిబ్యునల్ సభ్యులు,మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ మరియు వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,మాజీ సర్పంచ్ వడ్డే సురేష్ ,మాజీ సర్పంచ్ బొల్లెబోయిన వీరస్వామి ,బిఆర్ఎస్ నాయకులు వడ్డే వేణుగోపాల్ ,బొల్లెపెల్లి శ్రవణ్ కుమార్ ,తిప్పని సుభాష్ ,అభి యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ మున్సిపాలిటీలో ముమ్మరంగా పన్నుల వసూళ్లు

**- బకాయిలు చెల్లించాల్సిందేనని స్పష్టం చేసిన బిల్ కలెక్టర్ మచ్చర్ల ఉపేందర్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 5:** 2025-2026 ఆర్థిక సంవత్సరం ముగింపునకు చేరుకోవడంతో, తొర్రూర్ మున్సిపల్ పరిధిలో పన్నుల వసూళ్ల ప్రక్రియ వేగవంతమైంది.తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు తొర్రూరు పట్టణంలోని పలు వార్డుల్లో బిల్ కలెక్టర్ మచ్చర్ల ఉపేందర్ బుధవారం విస్తృతంగా పర్యటించి పన్నులు వసూలు చేశారు. తొర్రూర్‌లోని 3, 4, 5, 6 వార్డులతో పాటు 12, 19 బ్లాక్‌లలో ఇంటి పన్నులు, నల్లా పన్నులు ,ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు.ప్రధాన సంస్థల బకాయిల వసూలు: దీర్ఘకాలంగా బకాయిలు ఉన్న ఆర్యభట్ట స్కూల్, అగ్రికల్చర్ మార్కెట్, వెంకటేశ్వర థియేటర్, మరియు అశ్విని థియేటర్ వంటి ప్రముఖ సంస్థల నుండి పెద్ద మొత్తంలో పన్నులను వసూలు చేసినట్లు అధికారులు వెల్లడించారు.ఎటువంటి రాజకీయ లేదా ఇతర ఒత్తిళ్లకు తలొగ్గకుండా, నిబంధనల ప్రకారం పాత బకాయిలతో పాటు ప్రస్తుత ఏడాది పన్నులను వసూలు చేస్తున్నట్లు బిల్ కలెక్టర్ తెలిపారు.

# ఏన్కూరులో పోక్సో కేసు నమోదు

**● మైనర్ బాలికపై లైంగిక దాడికి యత్నం ● ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి: ఎస్సై సంధ్య**




**తొలి అక్షరం/ఏన్కూర్ మార్చి 5:** ఏన్కూరు మండలంలో దారుణ ఘటన చోటుచేసుకుంది.మండల పరిధిలోని గ్రామానికి చెందిన దాసరి వీరభద్రం (63) అనే వ్యక్తి మైనర్ బాలికపై దాడి యత్నం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.ఎస్సై సంధ్య తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడు బాలికకు బిస్కెట్ ప్యాకెట్ ఆశ చూపించి తన వెంట తీసుకెళ్లాడు. అనంతరం ఒంటరిగా ఉన్న ప్రదేశంలో బాలికపై బలవంతం చేయడానికి ప్రయత్నించాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన మరో వ్యక్తి ఈ ఘటనను గమనించి వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించాడు. గ్రామస్తులు అక్కడికి చేరుకుని నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాలికను రక్షించారు.ఘటనపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై సంధ్య తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.ఇలాంటి కేసుల నేపథ్యంలో తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సంధ్య కోరారు. చిన్నారులను ఒంటరిగా పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచితుల మాటలు నమ్మవద్దని పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# వేంకు శుభాకాంక్షలు తెలిపిన నెహ్రూ





**తొలి అక్షరం/ మహబూబాబాద్ మార్చి 5:** వేం నరేందర్ రెడ్డి కి రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గురువారం రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన శుభ సందర్భంగా హైదరాబాద్ గచ్చిబౌలి లోని వారి నివాసంలో వేం నరేందర్ రెడ్డిని న్యూరో నాయక్ కు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చ్ 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామ బిఆర్ యస్ పార్టీ నాయకులు వడ్డే సురేష్ మహేష్ ల మేనకోడలు శృతి-నిఖిల్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, వారితో పాటు రాష్ట్ర పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, నెక్కొండ మండల అధ్యక్షులు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, మండల నాయకులు బొల్లెబో యిన విరస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ కారింగుల సురేష్ గౌడ్,సోషల్ మీడియా మండల కన్వీనర్ మాతంగి రాజు,బోల్లేపల్లి శ్రవణ్,సుంచు సుమన్,ఎగ్గడి భరత్, కందిమల్ల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## స్వేరో జిల్లా కోశాధికారిగా సుధీర్



**పెద్దవంగర మార్చి 5(తొలి అక్షరం):** మహబూబాబాద్ స్వేరో జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుధీర్ నియామకం అయ్యారు పెద్దవంగర మండలం లోని పుట్టిన పోచంపెల్లి గ్రామానికి పేరు తెచ్చిన కిరటం గ్రామప్రజలు హార్షము వ్యక్తం తెలియచేసారు మహబూబాబాద్ జిల్లా స్వేరో మహేంద్ర అధ్యక్షతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దారముల ప్రకాష్ స్వేరో జిల్లా కమిటీ ఏర్పాటు చేశారు సుదీర్ ను స్వెరో జిల్లా కోశాధికారిగా ఎన్నుకున్నారు రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు స్వెరో నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు


## శాంతమ్మ దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన వర్షిత్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి5:** మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా యువ మోర్చ జిల్లా కార్యదర్శి అక్కేనపల్లి సైదులు తల్లి అక్కేనపల్లి శాంతమ్మ దశదిన కర్మకు బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగంవర్షిత్ రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉప అధ్యక్షులు మైలా నర్సింహా,బీజేపీ సీనియర్ నాయకులు సంజవ రెడ్డి, మాదూరి ప్రభాకర్ రెడ్డి,రామన్న పేట మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి,చిట్యాల పట్టణ బీజేపీ చిట్యాల పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్,బీజేపీ వార్డ్ మెంబర్ కరం పూడి సాయి కుమార్, వనం అంజయ్య,బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## మండల కేంద్రంలోని బెల్ట్ గ్రైండింగ్ టెస్ట్ పోటీలు

**- నెక్కొండ టీజీ ఆర్ఎస్ స్కూల్, ( గర్ల్స్) ప్రిన్సిపాల్ జి.శ్రీదేవి.**



**తొలి అక్షరం/నెక్కొండ మార్చ్ 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని బెల్ట్ గ్రాండింగ్ టెస్ట్ నెక్కొండ మండలం పీఎం శ్రీటిజిఆర్ఎస్ మరియు జూనియర్ కాలేజీ గర్ల్స్ నెక్కొండ విద్యార్థినిలకు బెల్ట్ గ్రైండింగ్ టెస్ట్ పోటీలను నిర్వహించారు. ఈ బెల్టు ట్రేడింగ్ టెస్ట్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ ను కనబర్చిన విద్యార్థులకు టీజీఆర్ఎస్ గర్ల్స్ తెలంగాణ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ టెక్నికల్ డైరెక్టర్ రవి సార్ బెల్ట్ లో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ గర్ల్స్ విద్యార్థినులను ప్రతిభకు మిర్చి వారు భవిష్యత్తులో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తీజ్ కరాటే మాస్టర్ వీరేందర్ మరియు పిఈటి కమల కుమారి పాల్గొన్నారు. పై కార్యక్రమం విద్యార్థిని విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీసి తీర్చిదిద్దిన కరేటె మాస్టర్ వీరేందర్ కి పాఠశాలలోని పీ ఎం, శ్రీ,టి జి ఆర్ ఎస్ మరియు జూనియర్ కాలేజీ గర్ల్స్ నెక్కొండ ప్రిన్సిపల్ శ్రీమతి జి, శ్రీదేవి అభినందించడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మాజీ ట్రిబ్యునల్ సభ్యులు, మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్



**తొలి అక్షరం/నెక్కొండ మార్చ్ 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన వాగ్యనాయక్ తండా గ్రామానికి చెందిన లావుడ్య అనురాధ-హిరాలాల్ కుమార్తే వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మాజీ ట్రిబ్యునల్ సభ్యులు, మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్,మరియు మాజీ జడ్పీటీసీ లావుడ్య సరోజ -హరికిషన్ నాయక్ గారు, వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి ,బంజారపల్లి మాజీ సర్పంచ్ బాధవత్ రవి ,మాజీ సర్పంచ్ బొల్లెబోయిన వీరస్వామి , గ్రామ పార్టీ అధ్యక్షులు బోద అనిల్ , వార్డు సభ్యులు సేవాలాల్ , బోడ శంకర్ , బోడ మంగీలాల్ , మాజీ వార్డు సభ్యులు ఆల్య నాయక్ , బిఆర్ఎస్ నాయకులు బొల్లెపెల్లి శ్రవణ్ కుమార్ ,తిప్పని సుభాష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల కుల దైవం గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

- **యాదవ సంఘం కుల పెద్ద తొగరు సాంబయ్య యాదవ్, గ్రామ ఉపసర్పంచ్ తొగరు వెంకన్న యాదవ్**



**తొలి అక్షరం/నెక్కొండ మార్చ్ 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలో యాదవుల కుల దైవం అయిన శ్రీ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులను అంగ రంగ వైభవంగా నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. చిన్నకొర్పోల్ యాదవ సంఘం కులస్తులు గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించిన కుల పెద్ద తోగరు సాంబయ్య, సారుకొల్ల గొల్ల బాల్లె ఎల్లయ్య, చిన్న కొర్పోల్ గ్రామ ఉప సర్పంచ్ తోగరు వెంకన్న, బొడ్డు చంద్రమౌళి, తోగరు యాకయ్య, కాసాని అశోక్, కాసాని వీరస్వామి, దోమల అనిల్, తొగరు సంపత్, మరియు కుల సంఘా సభ్యులు కొబ్బరి కాయలు కొట్టి గంగమ్మ ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది.

## టీఎన్జీవోస్ డైరీ ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హైదరాబాదులో టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర దేవాదాయ,అటవీ, పర్యావరణ శాఖా మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ డైరీ-2026 ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయడానికి పనిచేయాలని ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సమాజంలోని చివరి వ్యక్తి వరకు చేరేవరకు కృషి చేయాలని ఇందుకు తమ వంతు బాధ్యతగా టీఎన్జీవోస్ యూనియన్ కూడా కృషి చేయాలని ఆకాంక్షించారు.ప్రజా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పట్ల కూడా సానుకూల ధోరణి అవలంబిస్తుందని దశల వారీగా ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ హక్కుల తో పాటు బాధ్యతలు గుర్తెరిగి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు.అదేవిధంగా ప్రభుత్వం కూడా ఉద్యోగుల పెండింగ్ సమస్యలు అన్నిటిని పరిష్కరించేందుకు మంత్రి కూడా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజె వేణుగోపాల్,రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహఅధ్యక్షులు హేమా నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు దుర్గారావు,గద్దల రాజు,రజనీకాంత్, ఇంద్రసేనారెడ్డి,సిటీ అధ్యక్షులు శంకేసి రాజేష్,జిల్లా సహాయ కార్యదర్శి వంశీ,మధు,రఘు, చిరంజీవి,సతీష్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫోరం అధ్యక్షులు రవికుమార్ పంచాయతి కార్యదర్శుల ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు యాకూబ్ నాయక్ పృథ్వీరాజ్ సంగెం యూనిట్ అధ్యక్షులు కిరణ్ కుమార్ మెడికల్ ఫోరమ్ కార్యదర్శి సంతోష్,గుడిశాల భాస్కర్,యాకూబ్,రవికుమార్,సుమన్ జిత్ర,భాస్కర్,కిరణ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట మార్చ్ 5:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన తాళ్ల లింగస్వామి కుమార్తె వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్ లో జరగగా అట్టి వివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి అమీర్ జిల్లా నాయకులు బద్దుల రమేష్ మాజీ సర్పంచులు డోగ్గిపర్తి జానకి రాములు కట్ట యాదయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు మామిళ్ల అశోక్ ఉపసర్పంచులు తాళ్ల క్రాంతి కుమార్ చొప్పరి నరసింహ వార్డు మెంబర్లు నల్ల సైదులు మేకల రాములు నాయకులు బొడ్డుపల్లి రాజు మామిళ్ల కుమార్ ఎడవెల్లి మునేష్ కాయ యాదయ్య ఎడవెల్లి కిట్టు తదితరులు పాల్గొనడం జరిగింది

## నూతన వధూవరుకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయ మిత్రులు

- **పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్**







**తొలి అక్షరం/నెక్కొండ మార్చ్ 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ని వాసవి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా గత సంవత్సరం నిర్వహించడం జరిగింది. కళ్యాణ మహోత్సవం. పర్వతగిరి మండలం జమాల్ పురం కు చెందిన గొర్రెకుంట పూలమ్మ క్రీ శే గొర్రె గుంట శ్రీనివాస్ ల కుమారుడైన గొర్రెకుంట రఘు- పిఈటి,శ్రీ కావ్య ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉపాధ్యాయ మిత్రులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్ (లైవ్) వరంగల్ జిల్లా అధ్యక్షుల కుటుంబ సభ్యులు, మాదారపు శ్రీనివాస్ , ఫిజిక్స్ సుధాకర్, కొయ్యడ సుధాకర్ తొలి అక్షరం రిపోర్టర్ నెక్కొండ మండలం, గణేష్ హార్డ్వేర్ గాడిదాసు వీరేష్, పత్తిపాక జి, అనిల్,భూక్య నరేష్ నాయక్ తండా కారోబార్ , ఊడుగుల శ్రీకాంత్ తెలుగు ఉపాధ్యాయుడు, ముత్తినేని రమేష్, సోషల్ రమేష్ తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ మిత్రులు నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ మహోత్సవానికి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా మొదటి వార్షికోత్సవ పెళ్లిరోజు జరుపుకుంటున్న జి, శ్రీ కావ్య- రఘు పిఈటి టీచర్ లకి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా






**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ ఏటూరు నాగారం ఆదేశానుసారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఏటురునాగారం ఆధ్వర్యంలో గిరిజన భవన్ హనుమకొండ లో గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో (27) వివిధ ప్రైవేట్ కంపెనీలు హాజరై వివిధ ఉపాధి రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించినారు.ఈ జాబ్ మేళాలో ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి (566) మంది గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు హాజరు కాగా (285)మంది వివిధ కంపెనీలలో ఎంపికైన అభ్యర్థులకు జాబ్ ఆఫర్ లెటర్స్ ఐటిడిఏ ఏటూరు నాగారం ఎస్ ఒ సురేష్ బాబు, డి టి డి ఓ హన్మకొండ ప్రేమ కళ చేతుల మీదుగా అందించారు.కంపెనీల వారీగా ఎంపిక కాబడిన అభ్యర్థుల వివరాలు సి2సి -10 , హెటేరో ఫార్మసీ -3, జి ఎం ఆర్ ఎయిర్ పోర్టు -10, మెడ్ ప్లస్-3 , అపోలో-5, ప్రీమియర్ హెల్త్ కేర్-1, శ్రీ విజయ బయో ఫెర్టిలైజర్స్-8.సి ఎస్ సి హెల్త్ కేర్-13,, మహేంద్ర అండ్ మహేంద్ర -16, శ్రీరామ్ చిట్స్-10, రిలయన్స్ లైఫ్ ఇన్సూరెన్స్ -26, ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్-3, కప్తన్ -12, రిలయన్స్ జియో-2, కాన్ఫిడి-10,ఫర్గివ్ సొల్యూషన్స్-10,విన్ మోటార్స్-4,అనుదీప్ ఫౌండేషన్-20,క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్ -8, జి4ఎస్ సెక్యూరిటీ- 8,క్యాపిటల్ వింగ్ -25, క్యూస్- 35,ఇండస్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్-3, మీజమో మీడియా-20,తరారే గ్లోబల్ సొల్యూషన్స్ -4,ధ్రువంత్ సొల్యూషన్స్ -13,జస్టిన్ ఫౌండేషన్-3 ఈ కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు వేతనం నెలకు 15 వేల నుండి 25 వేల వరకు వారి యొక్క అర్హతను బట్టి సంబంధిత కంపెనీ వారు నిర్ణయించడం జరిగింది.ఈకార్యక్రమంలో సురేష్ బాబు, ఎస్ ఓ ఐటిడిఏ ఏటూరు నాగారం, ప్రేమ కళ డి టి డి ఓ హన్మకొండ,నారాయణ రెడ్డి డి టి డి ఓ వరంగల్ పి ఈ టి సి ప్రిన్సిపాల్ సారయ్య దొర, పి ఈ టి సి ఎ ఓ పరశురాం,కొండలరావు జేడియం ఐటీడీఏ ఎటునాగారం,స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్ కృస్టూ,ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి సిబ్బంది,జేఆర్పీలు మేకల పాపారావు,సరస్వతి,వివిధ కంపెనీ ప్రతినిధుల పాల్గొన్నారు.

## ఇంటింటా సిపిఎం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 5:** రామన్నపేట మండల కేంద్రంలో బుధవారం రాత్రి జరిగిన సిపిఐఎం టౌన్ కమిటీ సమావేశం సందర్భంగా సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, టౌన్ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ మాట్లాడుతూ ఈనెల 8న ఆదివారం రోజున ఇంటింటా సిపిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిపిఐఎం భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ హాజరవుతున్నారని వారన్నారు. ప్రజల వద్దకు వెళ్లడం ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది. ఈ ప్రజా పోరాటాలకు ఉద్యమ నిర్మాణానికి మేధావులు, ప్రజలు,సానుభూతిపరులు, ఉద్యమ శ్రేయోభిలాషులు ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించగలరని కోరనైనది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బావశీడ్లపెల్లి బాలరాజు, గొరిగే సోములు, పల్లె సత్యం, కడారి రాములు, విశ్వరూప చారి, కామిశెట్టి చంద్రశేఖర్, ఎన్. రాము పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ)లో చేరికలు

- యువతకు కండువాలు కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు రవి పటేల్



**తొలి అక్షరం/భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గోపాలపురం గ్రామంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ)లోకి యువత పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి.పార్టీలో చేరిన యువతకు కండువాలు కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ వారిని అభినందించారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల హక్కుల కోసం నిజాయితీగా పోరాడుతున్న పార్టీ టీఆర్పీ మాత్రమేనని అన్నారు.బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందన్నారు.గత ప్రభుత్వాలు చేసిన మోసాలను ప్రజలు గుర్తుంచుకున్నారని ఇక మోసపోవడానికి సిద్ధంగా లేరని తెలిపారు.అలాగే తీన్మార్ మల్లన్న చేస్తున్న పోరాటాలు యువతను ఆకర్షిస్తున్నాయని ప్రతి గ్రామం,ప్రతి గడపకు పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.రాబోయే 2028 లక్ష్యంగా యువత,మహిళలు,రైతులు,కార్మికులు అందరినీ కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ తెలంగాణలో పెద్ద ఎత్తున యువత టీఆర్పీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు.మేము మాత్రమే కాకుండా మా కుటుంబ సభ్యులను ఇతరులను కూడా పార్టీతో కలుపుకొని ముందుకు తీసుకెళ్తామని తీన్మార్ మల్లన్న ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇనుగాల ప్రణయ్ రాజ్,జిల్లా కోఆర్డినేటర్ పార్టీలో చేరిన నాయకులు లక్ష్మణ్ ప్రసాద్ స్ఫూర్తి వైద్య మంద రాజేష్ పైడిపాల సురేష్ గణేష్ శివ సంజయ్ చంద్రమౌళి పార్టీలో చేరారు

# పాత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**వి.బి.జి రామ్ జి రద్దు చేయాలి**

**వ్య.కా.స రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా**

**రామన్నపేట ఎంపీడీఓ కార్యాలయం ముందు వ్యకస మహాధర్నా**




**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 5:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి గ్రామీణ పేదలకు ఉపాదిని దూరం చేసేందుకే విబిజి రాంజీ ని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా, జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య అన్నారు. ఇటీవల మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన బేబీ రాంజీ ని రద్దుచేసి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కనీస వేతనం రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని రామన్నపేటలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి కూలీలతో మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాది హామీ చట్టాన్ని సమూలంగా మార్పు చేసి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఉపాధిని అందించి ఆర్థిక వెసులుబాటు కల్పించే బాధ్యత నుండి తప్పించుకోవడం కోసమే పేరు మార్చిందని అన్నారు. ఉపాధి హామీ చట్టం కోట్లాది గ్రామీణ పేదలకు జీవించే హక్కు, బతికే ఆధారము, బేరం ఆడేశక్తి ఇచ్చిందని అన్నారు. కొత్త చట్టంలో హక్కులు లేవని, హామీ లేదని, భద్రత అసలే లేదని ఆవేదన వెలిబుచ్చారు. మోడీ ఉపాధి హామీ స్థానంలో కార్పొరేట్ల లాభాల పథకము తీసుకొచ్చారని అన్నారు. పాత చట్టము ప్రజలకు ఉపయోగపడితే మోడీ తెచ్చిన జిరాంజీ చట్టము గ్రామీణ ధనిక వర్గాలకు, భూసాములకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జీరాంజి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులు ఎండకు ఎండుతూ నిలువ నీడ లేక, తాగడానికి నీళ్లు లేక, చేసిన పనికి వారం వారం డబ్బులు రాక, కూలి ఎంతొస్తుందో కూడా తెలియని అయోమయంలో ఉన్నారని అన్నారు. రామన్నపేట మండలంలో గత సంవత్సరము నుండి పే స్లిప్ ఇవ్వరు, జాబు కార్డులో నమోదు చేయరు ఇదేమని అడిగితే పట్టించుకునే నాధుడే ఉండడుని అన్నారు. కొంతమంది ఏపీవోలు జిల్లాలో పది సంవత్సరాల నుండి ఒకే మండలంలో పనిచేయడం వల్ల ఉపాధి హామీ కూలీల కష్టసుఖాలను, వారి యొక్క సమస్యలను పట్టించుకునే విధంగా లేరని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుదీర్ఘకాలం ఒకే మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని, అధికారులను మార్చాలని డిమాండ్ చేశారు. మునిపంపుల, దుబ్బాక గ్రామ సర్పంచులు బొడ్డుపల్లి వెంకటేశం, గట్టు నర్సింహా, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బోయిని ఆనంద్, గన్నెబోయిన విజయభాస్కర్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ళ నర్సింహా చారి, కందుల హనుమతు, జంపాల అండాలు, కల్లూరి నగేష్, మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్,మండల కమిటి సభ్యులు ఆవనగంటి నగేష్,ఎండీ రషీద్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ కుమార్,వ్యవసాయ కార్మిక సంఘం మరియు ప్రజా సంఘాల నాయకులు ఆవనగంటి స్వామి, గోగు లింగస్వామి,గుండాల ప్రసాద్,పల్లె సత్యం,పుట్టల ఉదయ్,కొమ్ము అంజయ్య పాల్గొన్నారు.

# వీరన్న మృతయానికి నివాళు లర్పించిన సిపిఎం నాయకులు




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 05:** వీరన్న మృతయానికి పురపాలక సంఘ వైస్ చైర్మన్ సుర్నపు సోమయ్య, సిపిఎం నాయకులు నివాళులర్పించారు. పురపాలక సంఘ పరిధిలోని 16వ వార్డు ఏటిగడ్డ తండాకు చెందిన బానోత్ వీరన్న అనారోగ్యంతో గురువారం మృతి చెందగా వారి గృహానికి పురపాలక సంఘ వైస్ చైర్మన్ సుర్నపు సోమయ్య, ,సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్,15వ వార్డు కౌన్సిలర్ బానోత్ బాబు, శాఖ కార్యదర్శి బానోత్ ప్రకాష్, రాములు వెళ్లి వారి ప్రార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మట్టి మనిషి.. మార్పుకి వారధి: హెల్మెట్ ధరించిన అన్నదాతకు జేజేలు!

**రైతన్నా.. నీ రక్షణే మాకు ముఖ్యం: హెల్మెట్ ధరించి అవగాహన కల్పిస్తున్న మట్టి మనిషి**

**తొలి అక్షరం/మాడుగులపల్లి/మార్చి 5:** సాధారణంగా మనం రోడ్ల మీద ఖరీదైన బైకుల మీద వెళ్లేవారే హెల్మెట్ పెట్టుకోవడానికి బద్ధకిస్తుండటం చూస్తుంటాం. కానీ, పొలం దున్నే ట్రాక్టరును నడిపే ఒక డ్రైవర్, నిబంధనల పట్ల చూపిస్తున్న నిబద్ధత ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి, అంతకు మించి అభినందనలకు గురిచేస్తోంది. ఈ ఆ దృశ్యం నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామానికి చెందిన సైదిరెడ్డి అనే ఓ రైతు ట్రాక్టర్ నడుపుకుంటూ హెల్మెట్ ధరించి మిర్యాలగూడ వైపు వెళ్తూ వెళ్తున్నారు. నడుపుకుంటూ వెళ్తున్న ఆ డ్రైవర్ తలకి హెల్మెట్ మెరుస్తోంది. ట్రాక్టరుకు హెల్మెట్ ఎందుకు? అని ఎగతాళి చేసేవారికి తన మౌనంతోనే సమాధానం చెబుతున్నాడతను. ప్రాణం ఏదైనా ఒకటే, భద్రత ఎక్కడైనా అవసరమే అనే సత్యాన్ని ఆ డ్రైవర్ ఆచరించి చూపిస్తున్నాడు.మురిసిపోతున్న ప్రజలు ఈ అరుదైన దృశ్యాన్ని చూసిన స్థానిక ప్రజలు ఆ డ్రైవర్ క్రమశిక్షణను చూసి మురిసిపోతున్నారు. బాధ్యత: ట్రాక్టర్ నెమ్మదిగా వెళ్లినా, పొరపాటున ఏదైనా ప్రమాదం జరిగితే తలకు రక్షణ ఉండాలని అతను ఆలోచించడం గొప్ప విషయం. స్ఫూర్తి: పెద్ద కార్లు, బైకులు ఉన్నవారే రూల్స్ పాటించని ఈ రోజుల్లో, ఒక సామాన్య డ్రైవర్ ఇంతటి స్పృహ కలిగి ఉండటం అభినందనీయం అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఆ డ్రైవర్ ఫోటోలు ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. నెటిజన్లు అతన్ని "రియల్ హీరో" అంటూ ప్రశంసలతో ముంచెత్తుతు న్నారు. చదువుకున్న వాళ్ల కంటే, సంస్కారం ఉన్న వాళ్లే సమాజానికి నిజమైన ఆదర్శం. ఈ ట్రాక్టర్ డ్రైవర్ ధరించింది కేవలం హెల్మెట్ మాత్రమే కాదు.. అది బాధ్యతాయుతమైన పౌరసత్వానికి నిదర్శనం.నిబంధనలు అనేవి ఎవరో జరిమానా వేస్తారని పాటించేవి కావు, మన ప్రాణాలను మనం కాపాడుకోవడానికి అని నిరూపించిన ఈ డ్రైవర్ అందరికీ స్ఫూర్తిదాయకం. హెల్మెట్ ధరించిన ఆ చేతులు మట్టిని నమ్ముకున్నవే కావచ్చు, కానీ అవి నేటి సమాజానికి ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతున్నాయి. ఓ అన్నదాత నీకు జేజేలు.




# కంటమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

- నిర్వహించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలానికి చెందిన దీక్షకుంట్ల గ్రామ గౌడ కులస్థుల ఆరాధ్య దైవం కంటమహేశ్వర స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమానికి హాజరైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, గౌడ కులస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయనతో పాటు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్,చెన్నరావుపేటమండల అధ్యక్షులు సిద్దన రమేష్ ఆమినాబాద్ ఉపసర్పంచ్ బండి హరీష్,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట,కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ మాజీ పిఏసీఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,కొనిజెటి బిక్షపతి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,సీనియర్ నాయకులు చల్లా పాపిరెడ్డి చల్లా రగోత్తం రెడ్డి,పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్యా నాయక్.సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి, దీక్షకుంట కాంగ్రెస్ నాయకులు మెరుగు కుమారస్వామి, పులి నవీన్, మెరుగు విజయ్, గ్రామస్థులు గౌడ కులస్థులు , కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుకు తప్పని తిప్పలు "ఎండలకు ఏడ్చుడు?" యూరియాకు అరుసుడు?

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 5:** ఎద్దు ఏడ్చిన వ్యవసాయం . రైతు లేని రాజ్యం చరిత్రలో బాగు పడినట్లు లేదు. ఒకప్పుడు రాజుల పాలనలో కూడా రైతు రాజువలె బతికాడు. రాజులు, దొరలు ,జమీందార్లు శిస్తు వేసినా కడుతూ శిరస్సు ఎత్తుకొని తిరిగాడు. గ్రామాల్లో గౌరవంగా రైతు కుటుంబాన్ని బ్రతికించాడు . వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతు రాజు వలె రాష్ట్ర ప్రజలందరికీ నోటిలో ముద్దవలె నోరూరించి ఎంతోమందికి అన్నదాతగా అవతరించిన అందరి కంచంలో మెతుకై మెరుగైన సమాజంకు అన్నం పెట్టాడు రైతు నేడు కష్టకాలంలో కష్టాలలో కన్నీటి పర్వం చెంది చెప్పుకోలేని బాధలతో. చేనును తగలబెట్టుకుంటూ లబోదిబో అంటూ అరుస్తూ. పుట్టెడు దుఃఖములో ఇక దున్నలేను పొలమును. పండించలేను పంటలను అని పదేపదే ఏడుస్తూ . అందరి ముందే అరుస్తూ అందరి ముందు గోస గా ఏడుస్తుంటే ప్రభుత్వాలకు పట్టలేదా గోస?. గోనె సంచుల నిండా ధాన్యాన్ని నింపిన పంట. గోనె సంచుల్లో మూకలు కుకలుగా చేసి నా శరీరమును అంత నింపిన ప్రభుత్వం అంట అంటూ. రైతు అయినా ఆత్మగౌరవం గా ఉంటా. నాకు రైతుబంధుకు రామ్ రామ్ చెప్పిన. రాజు లెక్క ఉన్న నంట. రైతు భరోసానంట రాకున్నా మంచిగా ఉంటా. కానీ నా కన్నీళ్లు నా కడగండ్లు. నన్ను చంపినట్టే నా చేను ను పెరగకుండా. యూరియా. కు .మరి మోక్షం ఎప్పుడు? యూరియా లేనిదే పైరు పైకి లేవదు వరి పంట పండదు . యూరియా కోసం అందరూ రైతులు ఎదురుచూసి ఎదురుచూసి . తిరిగి తిరిగి. తిప్పర పడుతూ. పెద్ద ఫోన్లు లేక ఓటీపీలు తెలువక ప్రక్క వారి చుట్టూ తిరగలేక పడరాని పాటుపడుతూ . యూరియా కోసం యూరియా కోసం యాప్ అని చెప్పి రైతుగా నేను చదవలేదు రైతుగా నాకు ఫోను లేదే నేను ఎలా యూరియాను తెచ్చుకోవాలి అని తెగించి తెద్దాము అనుకున్న యూరియాను ప్రభుత్వం పెట్టిన ప్రమాణాలకు యూరియా. దొరకక ఉంది. యూరియా సబ్సిడీపై ఇస్తే ఉత్తమంగా పంటలు తీస్తానని. అనేక సందర్భంలో తెలియజేశారు రైతులు.నేను యూరియా తేలేక. ఎవరికి చెప్పుకోవాలో ఎలా బుక్ చేయాలో. అర్థం కాక ఆగిపోయాను. మా రైతులను బాధపెట్టి. యూరియాను సంతలో అంగట్లో సర్కు కంటే అద్వానంగా ఒకరిపై ఒకరి పేరు మీద ఒకరికి. యూరియా వచ్చిందని బోర్డు తిప్పేస్తున్నారు అయినా వరిచేను పైరు పచ్చబడకుండా ఆగింది పనికి రాకుండా పోతుంది మీరు ఇచ్చే వారైతే ఎక్కడున్నా ఇవ్వగలరు ఇవ్వదలుచుకుంటే వేలిముద్ర తోని ఇవ్వగలరు మన దేశం ఎంత టెక్నాలజీలో ఉన్నదో ఎంతమంది రైతులకు వద్ద పెద్ద ఫోన్లు ఉన్నాయి? తెలుసుకోవాలంటే ప్రభుత్వం దగ్గర లెక్కలు లేవా. ప్రభుత్వం దగ్గర ప్రమాణాలు లేవా ప్రయత్నాలు లేవా రైతు ఎక్కడ న్యాయం జరుగుతుందన్నట్లు ఇచ్చే ప్రభుత్వం యూరియా ఇస్తే రైతులందరికీ న్యాయం జరుగును ఉన్నవారికి ఇచ్చారు యూరియా. యూరియానే సన్నకారు రైతులకు చదువుకొని రైతులకు ఉరితాడై ఉంటే యూరియా ఎప్పుడు వస్తుంది ఎండాకాలంలో ఎదిగే ఎదిగే సేనుకు పైపైకి లేసే పైరుకు ఆసరా ఉంటదనుకున్న యూరియా అసలే మాయమైపోయి మా రైతులకు న్యాయం జరిగేది ఎప్పుడు. న్యాయంగా యూరియా ఇచ్చేది ఎప్పుడు ప్రభుత్వాలే ఆలోచించాలి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడానికి మా గోస తగిలి వ్యవసాయ శాఖ మంత్రి వ్యవసాయం చేశాడా. వ్యవసాయం ఉన్నవానికి వ్యవసాయ శాఖ ఇవ్వాలి. అధికారులు ఆఫీసులో ఉండి కదలకుండా కార్లలో వచ్చి రైతుల గోసలు ఎలా పడతాయి వారి గురించి తెలుసుకోవాలి. వారి బాగోగులు అరుసుకోవాలి. యూరియా గురించి వారికి ఏం తెలుసు అందుకే రైతు భూమి యొక్క సరళాన్ని బట్టి సారాన్ని. సమతుల్యాన్ని బట్టి పంటలు వేస్తాడు బాగా పంటలు పండిస్తారు అందుకే యూరియా అనేది కేంద్రం ఇచ్చినప్పుడు రాష్ట్రం రాజుగా పంచాలి. మధ్య మధ్య దళారులకు దందాగా మార్చరాదు. దందాగా మారిస్తే ప్రభుత్వాలకు దారులు మూసుకుపోతాయి. రైతు రాజుగా చేసే బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది యూరియాకు ఏ షరతులు లేకుండా రైతుకు యూరియా అందించి ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడాలి రైతు యొక్క మేలే రాజ్యానికి మేలు అయితది అశోక అక్షరం ఒక ఆయుధం అనే కలం నుండి విశ్లేషణ యూరియా పై డాక్టర్ ఎన్ అశోక్ M.A.,M.S.W.,B.Ed.,Ph.D.,(LL.B).ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాద్ జవశ్రీశ్రీ చీశీ 8499996667984875024 8



## ఆర్థిక సహాయం అందజేత



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 5:** నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని మొండి వారి కాలనీ చెందిన నాగిళ్ల నాగరాజు ఇటీవల మృతి చెందడంతో వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని పూలమాలవేసి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి మరియు పిల్లల చదువుకు చేయూతనందిస్తానని తెలియజేయడం జరిగింది దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గార్లపాటి రవీందర్ రెడ్డి

## యువత అన్ని రంగాల్లో రాణించాలి





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 5:** యువత అని రంగాల్లో రాణించాలని వార్డ్ కౌన్సిలర్ ముత్యం వెంకన్న అన్నారు. గురువారం పురపాలక సంఘ పరిధిలోని 29వ వార్డు గణేష్ నగర్ మెన్ రోడ్ లో పెంద్ర శ్రీకాంత్ మెకానిక్ షాప్ కౌన్సిలర్ ముత్యం వెంకన్న, కార్మిక నాయకుడు మంగళపెల్లి రాజ్ కుమార్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత అన్నిరంగాలలో ముందుండాలి అని పిలుపునిచ్చారు. శ్రీకాంత్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందుల కుల పెద్దమనిషి వాడపల్లి నాగేశ్వరావు, బిఆర్ఎస్ నాయకులు జినుక సైదులు, వాడపల్లి సాయి, ఎల్లయ్య, ఆటో వెంకన్న, మాధాసు కృష్ణ, ప్రశాంత్, శేషం సంతోష్, నవీన్, అజయ్, విజయ్, మోహన్, అంబాల సాయి, లేతకులగోపి, చెడిపాక మధుకర్, మాట్లా అరుణ్, పాల్గొన్నారు.

## షాద్ నగర్ పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టిన కే సీతారాం




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి05:** షాద్ నగర్ పట్టణ సీఐగా కే.సీతారాం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో కందుకూర్ సీఐగా ఒకటిన్నర సంవత్సరం విధులను నిర్వహిస్తున్న సీఐ సీతారాం బదిలీపై షాద్ నగర్ పట్టణ సీఐ గా వచ్చారు. 2002 బ్యాచ్ కి చెందిన సీఐ సీతారాం ఉమ్మడి జిల్లాలో గుంటూరు ఏసీబీ లో, నిజామాబాద్ జిల్లాలో వివిధ ర్యాంకులలో పనిచేశారు. ఇక్కడ విధులను నిర్వహించిన పట్టణ సీఐ విజయ్ కుమార్ ను ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ కు అటాచ్ చేస్తూ సిపి జి. సుధీర్ బాబు ఆదేశాలను జారీ చేశారు.**సిఐ విజయ్ కుమార్ కు ఘనంగా వీడ్కోలు పలికిన సిబ్బంది** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ బదిలీపై కమిషనరేట్ కు వెళ్తున్న సందర్భంగా గురువారం షాద్ నగర్ ఎస్సైలు, ఏఎస్ఐ లు, కానిస్టేబుల్ లు, ఎస్ ఓ టి పోలీసులు, పోలీస్ సిబ్బంది పూలమాలలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. భవిష్యత్తులో సీఐ విజయ్ కుమార్ మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని సిబ్బంది ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు సుశీల, ప్రణయ్, శివారెడ్డి, రాజేష్, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మాకు అనుమతులు అక్కర్లేదు... అంతా మా ఇష్టం

**షాద్ నగర్ బైపాస్ రోడ్డులో చెట్ల నరికివేత?**
**నరికి వేసిన చెట్లు ఎక్కడ?**
**బైపాస్ రోడ్డులో చెట్లను నరికి వేసిన విద్యుత్ కాంట్రాక్టర్**
**అసలు అటవీశాఖ అధికారుల అనుమతులు ఉన్నాయా?**
**అనుమతుల బేఖాతరు వెనుక మర్మం ఏమిటి?**
**దీనికి సమాధానం ఇవ్వాల్సింది ఎవరు?**
**బాధ్యత వహించాల్సింది ఎవరు?**
**చెట్ల నరికివేతకు కారణమైన వారిపై చర్యలేవి?**

**తొలి అక్షరం/షాద్ నగర్,మార్చి05:** మాకు అనుమతులు అక్కర్లేదు, అంతా మా ఇష్టం అనే చందంగా అవి చెట్లే కదా, నరికి వేస్తే అడిగే వారు ఉండరేమోనని అనుకున్నారో ఏమో షాద్ నగర్ బైపాస్ రోడ్డులో దూసకల్ కు వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను పూర్తిగా వేర్లతో సహా నరికివేసి ఎక్కడికో తరలించారు. ఒకవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృక్ష సంపద పెంపునకై కోట్ల రూపాయలు ఖర్చు చేసి పర్యావరణాన్ని రక్షించాలని, పర్యావరణంలో సమతుల్యత తీసుకురావాలని, మానవ జీవితం నిలబడడానికి కారణభూతమైన ఆక్సిజన్ అందించే చెట్లను విరివిగా పెంచాలని వృక్షో రక్షతి రక్షితః అని మానవ మనుగడకే ఆధారభూతమైన చెట్లను కాపాడాలని ప్రకటనలు ఇస్తూ చెట్లను పెంచడానికి కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తూ ప్రభుత్వపరంగా తమ వంతు బాధ్యత నిర్వహిస్తుంటే, షాద్ నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో చెట్లను నరికివేసి ఎక్కడికి తరలించారో కూడా తెలియకుండా మమ్మల్ని ఎవరు అడుగుతారులే అనే ధైర్యంతో కొందరు కాంట్రాక్టర్లు విచ్చలవిడితనానికి పాల్పడుతున్నారు.వాల్టా చట్టం ప్రకారం చెట్లను నరకడానికి అటవీ శాఖ అనుమతులు తీసుకోవాల్సింది మరిచిపోయి, అటవీ శాఖ అనుమతులు లేకుండా అటవీ శాఖ అనుమతులు లేకుండా రోడ్డు కిరువైపులా ఉన్న చెట్లను తొలగించి వేస్తే ఇప్పటిదాకా అటవీ శాఖ అధికారులు కూడా మౌనం పాటించడం, చెట్ల నరికివేత పై చర్యలు తీసుకోకపోవడంలో మతలబు ఏమిటో అధికారులే తెలిపాల్సి ఉంది. వాల్టా చట్టం ప్రకారం పది చెట్లు నాటిన తర్వాతనే ఒక చెట్టు నరకాలనే నిబంధనలు, చెట్లను నరికితే వాటిని ప్రాంతీయ అటవీ కార్యాలయానికి తరలించాలని పలు నిబంధనలు ఉన్న, వాటిని పాటించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.ఒక్క మొక్కను పెంచడానికి ప్రభుత్వాలు సుమారుగా 1000 (వెయ్యి ) రూపాయల పైగా ఖర్చు చేసి అది పూర్తిగా ఎదిగి ఎంతోమంది జీవితాలకు ప్రాణవాయువు ఆక్సిజన్ అందే విధంగా, రోడ్డుపైన వెళ్లే బాటసారులకు నిలువు నీడ ఇవ్వాలని, పర్యావరణ పరిరక్షణ జరగాలనే ఉద్దేశంతో రోడ్డు కిరువైపులా చెట్లను నాటి పెంచి పోషించి పెద్ద చేస్తే, బాటసారులకు నిలువు నీడనిచ్చే ఆ చెట్లను తమ ఇష్ట రాజ్యంగా వేర్లతో సహా నరికివేసి తమ పనులు తాము చేసుకుంటూ పోతుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కిమ్మనకుండా ఉండడం ఎంతవరకు సమంజసమో అధికారులకే తెలియాలి. ఇప్పటికైనా ఈ విషయంపై అటవీశాఖ అధికారులు స్పందించి చెట్ల నరికివేతకు కారణమైన కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు ఆశిస్తున్నారు.ఈ విషయంపై అటవీ అధికారులను సంప్రదిస్తే చెట్ల నరికివేతకు సంబంధించి ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోలేదని, ఒకవేళ అనుమతులు తీసుకున్న నరికి వేసిన చెట్లను అటవీ శాఖ కార్యాలయానికి తరలించాలని, అనుమతులు లేకుండా చెట్లను నరికివేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అనుమతులు లేకుండా చెట్లను నరికి వేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ఎస్ఎస్సి విద్యార్థులకు ప్యాడ్లు అందజేసిన రాజేశ్వర్ రెడ్డి

**• పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తాం: సర్పంచ్ ఆర్. బాబు నాయక్**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి05:** రాజకీయాలను పక్కన పెట్టి పాఠశాల అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా సహాయ సహకారాలు అందించాలని వెలి జర్ల గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్ పిలుపునిచ్చారు.గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో రానున్న పదవ తరగతి ఫైనల్ పరీక్షల సందర్భంగా విద్యార్థులకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లను దాత రాజేశ్వర్ రెడ్డి సహకారంతో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం పాఠశాల హెడ్మాస్టర్ సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సర్పంచ్ ఆర్. బాబు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకారం అందించిన దాత రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్. బాబు నాయక్ మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సంవత్సరం పొడవునా ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను సరిగా పునశ్చరణ చేసుకుని ఎస్ఎస్సి పరీక్షలను ధైర్యంగా రాయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలంటే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు.ఆ దిశగా గ్రామ పాలకవర్గం తరఫున తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని స్పష్టం చేశారు. పాఠశాలలో ఏర్పడిన మౌలిక వసతుల కొరతలను తీర్చేందుకు ముందుండి సహకరిస్తామని తెలిపారు. విద్యార్థులు అధిక శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ డాక్టర్ దోడోల వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు తుప్పరి వనజకుమార్, కావాలి లక్ష్మయ్య, ఆచారి అనిత, వెంకటయ్య నాయక్, ప్రవళిక మహేష్, కావాలి నర్సింలు, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## సంచార పశు అంబులెన్స్‌ను ప్రారంభించిన జీవీకే ఈఎంఆర్ఎఫ్

**• తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జీవీకే ఈఎమ్ఆర్ఐ సేవలు అభినందనీయం • సంచార పశు వైద్యశాల ద్వారా 1962 టోల్ ఫ్రీ సేవలు ప్రారంభం**




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి05:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగ చేపడుతున్న పథకలలో ఒకటైన సంచార పశు వైద్యశాల 1962 టోల్ ఫ్రీ సేవలు మూగ జీవాలకు సేవలందించటంలొ ముందంజలో ఉన్నాయని జిల్లా మేనేజర్ షేక్ జాన్ షాహిద్ తెలిపారు.జిల్లాలోని షాద్ నగర్ స్థానిక 1962 సంచార పశు వైద్యశాల వాహన సేవలను రాష్ట్ర ప్రోగ్రామ్ ఆఫీసర్ డ్రా.భగీష్ మీశ్రా సందర్శించారు, ఈ కార్యక్రమం లొ డ్రా.భగీష్ మీశ్రా సేవలను అడిగి తెలుసుకున్నారు అంబులెన్సు లోని పనిముట్లు, మందులు మరియు దస్త్రాలను పరిశీలించారు. ప్రజలద్వారా మూగ జీవాలకు సేవలాందించటంలో జాప్యం చేయరాదనీ, వెంటనే స్పందించి వాహనం సంఘటన స్థలానికి చేరుకొని మూగజీవలకు తగు చికిత్స చేయాలనీ తెలిపారు. ఈ సేవలను ముందంజలో నడిపించటంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఎంతో ఉందని, ప్రభుత్వ సమన్వయంతో పనిచేయటం సంతోషంగా ఉందని తెలిపారు మరియు షాద్ నగర్ స్థానిక పశు వైద్యశాలలోని 1962 సంచార పశు వైద్యశాల వాహన సిబ్బంది డ్రా.హర్షిని , పరవేట్ గాయత్రీ, మరియు పైలట్ శ్రీనివాస్ లను అభినందిచ్చారు.ఈ కార్యక్రమంలొ ఉమ్మడిజిల్లాలు ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్ మరియు రంగారెడ్డి జిల్లా మేనేజర్ రాజబాబు పాల్గొన్నారు.




## రాజ్యసభకు వేం నరేందర్ రెడ్డి ఎంపికకు ఘన అభినందనలు

**హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కేసముద్రం కాంగ్రెస్ నాయకులు**

**పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మయ్య గౌడ్**

**దన్నసారి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 5:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డిని ఖరారు చేసిన సందర్భంగా హైదరాబాద్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కేసముద్రం మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేసముద్రం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మయ్య గౌడ్ వేం నరేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.అలాగే దన్నసారి గ్రామ మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్ కూడా వేం నరేందర్ రెడ్డిని పుష్పగుచ్ఛం అందించి శాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థంగా సేవలు అందిస్తూ కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ఆయనను రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేయడం పార్టీ అధిష్టానం తీసుకున్న సముచిత నిర్ణయమని, భవిష్యత్తులో ప్రజల సమస్యలను పార్లమెంట్ వేదికగా ప్రస్తావిస్తూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# వేంకు శుభాకాంక్షల వెల్లువ



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 05: వేం నరేందర్ రెడ్డి కి ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహా దారుడు వేం నరేందర్ రెడ్డి గురువారం రాజ్యసభ సభ్యుడిగా నామినేషన్ దాఖలు కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, పురపాలక సంఘ చైర్ పర్సన్ జ్యోతి రమేష్ పాల్గొన్నారు. అసెంబ్లీ హాల్ నందు ప్రభుత్వ సలహా దారుడు వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా నామినేషన్ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా హాజరైన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ గూగులోత్ జ్యోతి రమేష్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు

# సోషల్ మీడియా సతీష్ ఔదార్యం... పేదింటి పెళ్లికి తన వంతు సాయం...





తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి05: షాద్ నగర్ మున్సిపాలిటీ 17వ వార్డు నెహ్రూ నగర్ కాలనీ లో నివసించే నరసింహ, నాగమణి దంపతుల కూతురు లహరి వివాహ శుభకార్యానికి షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుంకర సత్యనారాయణ తన వంతు ఔదార్యాన్ని చూపించి పెద్ద మనసును చాటుకున్నారు. వివాహానికి హాజరయ్యే బంధుమిత్రులకు భోజనాల ఏర్పాట్ల కోసం అవసరమయ్యే కిరాణా సరుకులను 22000/- కొనుగోలు చేసి పెళ్లి పెద్దలకు అప్పగించాడు. **సాయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న నే నాకు ఆదర్శం....** సుంకర సత్యనారాయణ పేదింటి పెళ్లికి సాయం చేసి పెద్ద మనసు చాటుకున్న సుంకర సత్యనారాయణ పేదలకు,అత్యవసరమైన వారికి సహాయం చేయడం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న ను చూసి నేర్చుకున్ననని అన్నారు. వార్డులో పేదలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అత్యవసర సమయాల్లో తన వంతు సాయం చేస్తానని తెలిపారు.

# అపర భగీరథడు మంచిరేవుల అశోక్‌కు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు

● సేవతోనే జన్మం ధన్యం... సామాజిక సేవలకు ప్రజల ప్రశంశలు






తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి05: ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలతో దూసుకుపోతు, నిత్యం ప్రజల కష్టసుఖాల్లో పలుపంచుకుంటూ అందరి తలలో నాలుక గా కీర్తింపబడుతున్న షాద్ నగర్ పట్టణం లోని 7 వ వార్డు ఈశ్వర్ కాలనీ కు చెందిన మంచిరేవుల అశోక్ అంటే తెలియని వారు ఉండరు. ఎల్లప్పుడూ కాలనీవాసులు తో మమేకమై తనదైన శైలి లో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల గుండెల్లో చేరుగని ముద్ర వేసుకున్నారు. ఎప్పటికప్పుడు కాలనీవాసుల సమస్యలు వింటు వెంటనే పరిష్కారం చూపుతూ ముందుకు సాగుతున్న తీరు అమోఘం. ప్రతి కుటుంబం ఆరోగ్యం గా ఉండాలనే సంకల్పం తో షాద్ నగర్ పట్టణం లోనే మొట్టమొదటి సారిగా ఉచిత వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ ను 7 వ వార్డు ప్రజలకు అంకితం చేసి ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. పదవి ఉన్న లేకున్నా ప్రజల సేవా కొరకే తన జీవితం అంకితం అని చెబుతున్న మంచిరేవుల అశోక్ జన్మదినం సందర్భంగా అతనికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో ఎన్నోన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యలతో, సుఖసంతోషాలతో ఉండాలని కాలనీ ప్రజలు ఆకాంక్షించారు.

# ప్రజా పాలన ప్రగతిని పకడ్బందీగా అమలు చేయాలి

**పాఠశాలలు, వసతి గృహాలు, ఫైళ్ళ క్లియరెన్స్ , పారిశుధ్య పరిశుభ్రత నిరంతర పర్యవేక్షణ అవసరం: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 05: ప్రజాపాలన ప్రగతిని పకడ్బందీగా మలిచేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా సంయుక్త కలెక్టరేట్ ఐడీఓసీ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల,రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్ తో కలిసి జిల్లా అధికారులతో సమగ్ర దిశానిర్దేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడిపొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు, చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి కార్యక్రమం హోం, రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు,హెల్మెట్‌సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత మరియు రక్షణ డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు.మే 4 నుండి మే 9 వరకు రైతులు (వ్యవసాయం( అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు,ఎరువులువిత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.మే 18 నుండి మే 23 వరకు యువత, క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు.మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు.వార్డు అధికారులతో మాట్లాడుతూ తమ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు స్థితి, గ్రౌండ్ లెవెల్ పురోగతి, పెండింగ్ కారణాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త వాహనాలు, డ్రైనేజీ విస్తరణ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమైన అంశమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. వసతి గృహాలు, విద్యాసంస్థలపై ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ , తొర్రూరు రెవెన్యు డివిజినల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం, అందించాలి

**గిరిజన ఆశ్రమ పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 05: విద్యాలయాలద్వారా ఆరోగ్యం, ఉత్తమ విద్య బోధనలు పిల్లలకు అందించాలిని కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు.గురువారం జిల్లాలోని బయ్యారం మండలం ఇస్లాపురం గిరిజన ఆశ్రమ పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గిరిజన ఆశ్రమ పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల,అంగన్వాడి కేంద్రంలలో స్టాక్, రిజిస్టర్, పిల్లలు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, స్టోర్ గది, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టడీ రూమ్, పరిసరాలను పరిశీలించారు. పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో జిల్లాలోని (19) గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు ఆరు (6), పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ (9), గిరిజన ప్రైమరీ స్కూల్స్ జీపిఎస్, (104), లలో (881) పదవ తరగతి విద్యార్థులు, మొత్తం (7044), విద్యార్థినీ, విద్యార్థులు ఉండగా ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా,మానసికంగా దృఢంగా ఉండే విధంగా తరగతులు నిర్వహిస్తూ నిత్యం గమనించడం జరుగుతుందని, షెడ్యూలు ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించి,ఉపాధ్యాయుల ద్వారా అత్యుత్తమ విద్య బోధనలు అందించడం జరుగుతుందని ,(ప్రతి నాలుగు) హాస్టళ్లకు కలిపి ఒక ప్రత్యేక అధికారి అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, పిఎమ్ఆర్సిలు, ఏసీఎంఓలు, జిసిడిఓ, స్పోర్ట్స్ అధికారి ఎస్సీఆర్పిలను నియమించి 100% ఫలితాలు వచ్చే విధంగా ప్రత్యేక తరగతులు, ఉదయం, సాయంత్రం ఏర్పాటు చేస్తూ పిల్లలకు ఎలాంటి మానసిక ఒత్తిడి లు లేకుండా హ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించడం జరుగుతుందని,ప్రతి రోజు అదనపు కలెక్టర్లు,జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు, స్థానిక సంబంధిత మండల స్థాయి అధికారులు అందరూ పరిశీలన, తనిఖీల ద్వారా అత్యుత్తమ ఫలితాలను సాధించడం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు,రానున్న పరీక్షల నేపథ్యంలో షెడ్యూలు ప్రకారం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు ఏలాంటి మానసిక ఒత్తిడి లేకుండా వారికి అర్థమయ్యే విధంగా నూతన డిజిటల్ తరగతులు ప్రాక్టికల్స్ ద్వారా విద్యను అందించాలని, పక్కాగా డైట్ మెనూ ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం స్నాక్స్ అందించాలని, తద్వారా పిల్లలు మంచి వాతావరణంలో విద్యను కొనసాగించి ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఉపయోగపడతాయన్నారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కచ్చితంగా సమయపాలన పాటించి సిలబస్ పూర్తి చేయాలన్నారు. ప్రతి విద్యార్థిని, గమనిస్తూ ఉండాలని, విద్యలో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రోత్సహించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తూ వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం నాయక్, స్థానిక తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్‌ను సన్మానించిన షాద్ నగర్ మార్కెట్ కమిటీ పాలకవర్గం

తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి05: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల లో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన అగ్గనూర్ బసవేశ్వర్ ను సన్మానించిన్న షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ బాబర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ కరుణాకర్, బాలశివరెడ్డి, భరత్ లాహోటి, టి నవీన్, సందీప్ కుమార్,సురేష్ కుమార్, షాద్నగర్ మార్కెట్ కమిటీ ప్రత్యేక ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్,షాద్ నగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు అధికారిణి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అభిమాన నాయకునికి అభినందనలు

తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 5: మంచి మనసున్న నాయకుడు, ప్రజా సంక్షేమమే దేహంగా పనిచేస్తున్న వేం నరేందర్ రెడ్డి ని కేసముద్రం నాయకులు అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులుగా అపూర్వ సేవలందించిన, కేసముద్రం అభివృద్ధి ప్రదాత, ప్రజా అభిమాన నాయకులు వేం నరేందర్ రెడ్డి ని రాజ్యసభ సభ్యుడిగా ఎంపికైన సందర్భంగా గురువారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గచ్చిబౌలిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు, కేసముద్రం మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు. వేం నరేందర్ రెడ్డిని కలిసిన వారిలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ప్రజా ప్రతినిధులు, పురపాలక సంఘ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# ఇది నిధి వేట కాదు.. అంతకుమించి!

**ఒళ్లు గగుర్పొడిచేలా నాగచైతన్య 'వృషకర్మ'..**




యువసామ్రాట్ నాగచైతన్య కథానాయకుడిగా, 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'వృషకర్మ'. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్న ఈ వీడియో, సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ఇది కేవలం నిధి వేట చుట్టూ తిరిగే అడ్వెంచర్ సినిమా మాత్రమే కాదని, దుష్టశక్తులతో కూడిన ఒక మైథలాజికల్ థ్రిల్లర్ అని ఈ గ్లింప్స్ స్పష్టం చేసింది. విడుదలైన వీడియోలో ఒక దుష్టశక్తి ఆవహించిన వ్యక్తి ఒక మనిషి కన్ను పొడిచినట్టు చిత్రపటం గీస్తాడు. అది పూర్తవగానే అతని నోటి నుంచి గబ్బిలం లాంటి భయంకర జీవి బయటకు వచ్చి, ఆ చిత్రపటంలో ఉన్నట్టే ఒక వ్యక్తిని చంపేస్తుంది. "ఒక సాటిలేని శక్తి మేల్కొన్నప్పుడు... సృష్టి దాని గమ్యం తప్పినప్పుడు... విధి తన దారిని తానే ఎంచుకుంటుంది" అనే వాయిస్ ఓవర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ వీడియోలో నాగచైతన్య, మీనాక్షి చౌదరి, జయరాం పాత్రలను కూడా పరిచయం చేశారు.

ఈ సినిమాపై నాగచైతన్య గతంలో చెప్పిన మాటలను ఈ గ్లింప్స్ నిజం చేస్తోంది. "ఇది భారీ వీఎఫ్ఎక్స్‌తో కూడిన మైథలాజికల్ థ్రిల్లర్. నా 15 ఏళ్ల కెరీర్‌లో ఇంత భారీ స్పాన్‌లో సినిమా చేయలేదు" అని చైతన్య గతంలో పేర్కొన్నారు. ఇప్పుడు విడుదలైన వీడియో చూస్తే ఆయన చెప్పింది నిజమేననిపిస్తుంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర (ఎస్వీసీసీ), సుకుమార్ రైటింగ్స్ పతాకాలపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నీల్ డి కున్హా సినిమాటోగ్రఫీ, అజనీశ్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తుండగా, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.



# వారం ముందే ఉస్తాద్ భగత్ సింగ్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ సినిమా కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న అభిమానులకు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఒకేసారి రెండు అదిరిపోయే అప్‌డేట్స్ ఇచ్చింది. ముందుగా ప్రకటించిన తేదీ కంటే వారం ముందే ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు ప్రకటించి, ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. ముందుగా ఈ నెల 26న విడుదల చేయాలని భావించిన ఈ చిత్రాన్ని, ఇప్పుడు వారం ముందుకు జరిపి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. "మా ఉస్తాద్ బాక్సాఫీస్ వద్ద భారీ సంబరాలు మొదలుపెట్టడానికి వారం ముందే వస్తున్నారు" అంటూ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. విడుదల తేదీ మార్పునకు ఒకరోజు ముందే ఈ చిత్ర బృందం మరో కీలక ప్రకటన చేసింది. ఈ సినిమాకు సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్ (డీఎస్పీ) పనిచేస్తుండగా, ఇప్పుడు నేపథ్య సంగీతం (బీ+వీ) బాధ్యతలను స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్‌కు అప్పగించినట్లు తెలిపింది. దీంతో ఈ సినిమాకు ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు పనిచేయనుండటం విశేషం. ఈ మార్పుపై మైత్రీ మూవీ మేకర్స్ ఒక అధికారిక ప్రకటన విడుదల చేస్తూ స్పష్టతనిచ్చింది. 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి వచ్చిన పాటలకు అద్భుతమైన స్పందన వచ్చిందని, డీఎస్పీ అద్భుతమైన పాటలు ఇచ్చారని ప్రశంసించింది. అయితే, నేపథ్య సంగీతం కోసం డీఎస్పీకి ఫైనల్ రీల్స్ పంపడంలో తమ వైపు నుంచి ఆలస్యం జరిగిందని నిర్మాణ సంస్థ అంగీకరించింది. దీనివల్ల ఆయన ఇతర కమిట్‌మెంట్ల కారణంగా సమయం కేటాయించలేకపోతున్నారని తెలిపింది. ఈ క్రమంలోనే డీఎస్పీతో చర్చించి, ఇద్దరి పరస్పర అంగీకారంతో నేపథ్య సంగీతం బాధ్యతలను తమన్‌కు అప్పగించినట్లు స్పష్టం చేసింది. ఇకపై ఈ చిత్రానికి పాటలను డీఎస్పీ అందిస్తుండగా, నేపథ్య సంగీతాన్ని తమన్ సమకూర్చనున్నారు. సినిమా నిర్మాణంలో ఎలాంటి జాప్యం జరగకుండా ఉత్తమ ఫలితం అందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ పేర్కొంది. ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు ఒకే సినిమాకు పనిచేయడం అభిమానులకు పండగ లాంటి వార్త అని, థియేటర్లలో ఇది ఒక మర్చిపోలేని అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేసింది.



## అంచనాలు పెంచుతున్న 'మృత్యుంజయ్'

'మృత్యుంజయ్' .. అంటే మృత్యువును జయించినవాడు అని అర్థం. టైటిల్ పరంగా చూసుకుంటే ఇది చాలా కుతూహలాన్ని రేకెత్తించేదే అని చెప్పాలి. అలాంటి టైటిల్ తో ఇప్పుడు ప్రేక్షకులను పలకరించడానికి శ్రీవిష్ణు రెడీ అవుతున్నాడు. హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, రేపు థియేటర్లకు రానుంది. సందీప్ గుణ్ణం - వినయ్ చిలకపాటి నిర్మించిన ఈ సినిమాలో, శ్రీవిష్ణుకి జోడీగా రెబా మోనికా జాన్ కనిపించనుంది.

శ్రీ విష్ణు - రెబా మోనికా జాన్ కలిసి చేసిన రెండో సినిమా ఇది. గతంలో వీరి కాంబినేషన్ లో వచ్చిన 'సామజవరగమన' సూపర్ హిట్ గా నిలిచింది. ఆ తరువాత రెబా మోనికా జాన్ ఒకటి రెండు తెలుగు సినిమాలలో అతిథి పాత్రలలో మెరిసింది అంతే. తమిళ .. మలయాళ సినిమాలతో మాత్రం బిజీగానే ఉంది. ఇక ఈ మధ్యనే కన్నడ సినిమాలను లైన్లో పెడుతోంది. ఈ నేపథ్యంలో ఆమె శ్రీవిష్ణుతో కలిసి ఈ సినిమా చేసింది. సస్పెన్స్ తో కూడిన క్రైమ్ థ్రిల్లర్ ఇది. ఒక పాప చుట్టూ కథ తిరుగుతుందని అంటున్నారు. ఆసక్తికరమైన కథాకథనాలతో .. అనూహ్యమైన మలుపులతో ఈ సినిమా కొనసాగుతుందని అంటున్నారు. కాలభైరవ అందించిన నేపథ్య సంగీతం హైలైట్ గా నిలిచిందని చెబుతున్నారు. ఈ సినిమాతో శ్రీవిష్ణు - రెబా జోడీకి మరో హిట్ పడటం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## 'క్రేజీ కల్యాణం'లో బాల్ రాజ్‌గా.




నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా క్రేజీ కల్యాణం. ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. హోలీ పండుగ సందర్భంగా 'క్రేజీ కల్యాణం' మూవీ నుంచి టాలెంటెడ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ నటించిన బాల్ రాజ్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తరుణ్ భాస్కర్ సూపర్ మ్యాన్ లా మంచి జోష్ లో కనిపిస్తున్నారు. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్‌తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో 'క్రేజీ కల్యాణం' సినిమా చిత్రీకరణ జరిపారు. సురేష్ బొబ్బిలి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

## తమిళ అమ్మాయి కొరియా టూర్.. మేడ్ ఇన్ కొరియా ట్రైలర్ విడుదల




మీకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులే మీ మనసుని ఎక్కువగా పరీక్షిస్తారంటూ తన కలల ప్రపంచంలోని పరిస్థితుల గురించి పంచుకుంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. చిన్న గ్రామంలో కలలు కంటూ.. ట్రైన్ ఎక్కినా కొరియా వెళ్తానంటూ మొదలైన తన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'మేడ్ ఇన్ కొరియా' చూడాల్సిందే. క్రాస్ కల్చర్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని రా.కార్తిక్ తెరకెక్కించారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్స్‌లో భాగంగా రూపొందిన ఈ సినిమా ఈ నెల 12 నుంచి ప్రసారం కానుంది. ఈ సందర్భంగా అధికారిక ట్రైలర్‌ను ఆవిష్కరించింది నెట్‌ఫ్లిక్స్. 'కొన్నిసార్లు మీరు ఊహించని వ్యక్తుల నుంచి ప్రేమని పొందుతారు.. కొరియా పట్ల నాకున్న ప్రేమ నన్ను నేను తెలుసుకునేలా చేసింది' లాంటి ఆసక్తికరమైన డైలాగులు.. కొరియాలో ఎదురైన చేదు అనుభవాల ప్రియాంక సన్నివేశాలతో ఆకట్టుకునేలా ఉందీ ట్రైలర్. ఈ సినిమాలో దక్షిణ కొరియా నటుడు పార్క్ హై జిన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఓ తమిళ అమ్మాయి కొరియా వెళ్లిన నేపథ్యంతో రూపొందిందీ చిత్రం.



# పెళ్లి ప్రయత్నాల్లో పూజా తల్లితండ్రులు!

బుట్టబొమ్మ పూజాహెగ్డే వృత్తిగత జీవితం గురించి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ నుంచి సౌత్ కి మళ్లీ కంబ్యాక్ అయిన తర్వాత ఒక్కొక్కటిగా అవకాశాలు అందుకుంటుంది. టాలీవుడ్ పక్కన బెట్టినా కోలీవుడ్ మాత్రం అక్కున చేర్చుకుని ఆదరిస్తుంది. ఈ క్రమంలోనే పూజాహెగ్డే పేరు మీడియాలో వైరల్ అవుతుంది. లేదంటే? అమ్మడు పేరు కనుమరుగైపోయేది. కోలీవుడ్ అవకాశాలతో మెల్లగా మళ్లీ టాలీవుడ్ లోనూ బిజీ అవ్వాలని చేయని ప్రయత్నం లేదు. పాత పరిచయాలతో మళ్లీ అవకాశాలు అందుకునే చర్యలు చేపట్టింది. ఇదంతా ప్రోఫెషనల్ లైఫ్. మరి అమ్మడి వ్యక్తిగత జీవితం ఎలా ఉంది? అంటే ఓ ఇంట్రెస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. పూజాహెగ్డే కి తల్లిదండ్రులు పెళ్లి కొడుకుని వెతికే పనిలో పడ్డట్లు తెలుస్తోంది. అమ్మడి వయసు ఇప్పటికే 35 ఏళ్లు నిండటంతో పెళ్లి చేసుకోమని ఇంట్లో తల్లిదండ్రులు ఒత్తిడి చేస్తున్నారుట. కొన్ని నెలలలుగా ఈ ఒత్తిడి మొదలైన నేపథ్యంలో తాజాగా పెళ్లి విషయంలో సంబంధాలు చూడండని చెప్పిందిట. డాడ్ మంజునాథ్ హెగ్డే..మామ్ లతా హెగ్డే ఓ పెద్ద వ్యాపారవేత్త కుటుంబం నుండి సంబంధాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ముంబైకి చెందిన బిజినెస్‌మెన్‌తో ఆమె పెళ్లి ఉండవచ్చని వార్తలొస్తున్నాయి. చాశ్రీంశీ =ముఃు – నటనకే పరిమితం కాదు.. నిర్మాణ రంగంలో హీరోయిన్ల కొత్త ట్రెండ్ మరి ఈ ప్రచారంలో నిజానిజాలు తేలాల్సి ఉంది. పూజాహెగ్డే మనసులో ఎవరైనా ఉన్నారా? లవ్..రిలేషన్ షిప్ అంటూ కొందరి పేర్లు గతంలోనే తెరపైకి వచ్చాయి. దివంగత నటుడు నవినోద్ మోహ్రా కుమారుడు, నటుడు రోహన్ మెహ్రా సన్నిహితంగా ఉంటుందనే ప్రచారం జరిగింది. వీరిద్దరూ పలుమార్లు ముంబైలో కెమెరా కంటికి చిక్కారు. 2024 ఏప్రిల్‌లో పూజా తల్లిదండ్రులతో కలిసి రోహన్ లంచ్‌కు వెళ్లడం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. అటుపై –కిసీకా భాయ్ కిసీకా జాన్– షూటింగ్ సమయంలో సల్మాన్ ఖాన్ తోనూ ప్రేమలో ఉందనే ప్రచారం జరిగింది. పూజాహెగ్డే సోదరుడు రిషబ్ హెగ్డే పెళ్లికి సల్మాన్ అటెండ్ అవ్వడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. అలాగే కర్ణాటకకు చెందిన ఓ క్రికెటర్‌ను పెళ్లాడుతుందనే కథనాలు వైరల్ అయ్యాయి. చివరిగా బాలీవుడ్ యువ నటుడు ఇషాన్ క ట్టర్ తోనూ అమ్మడు సన్నిహితంగా దిగిన ఫోటోలు ఎన్నో సందేహాలకు తావిచ్చాయి. ఇద్దరు కలిసి ట్రిప్పులకు వెళ్లడం, సరదాగా గడపడం వంటివి చూసి సంథింగ్ సంథింగ్ నడుస్తుందనే ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాలపై పూజాహెగ్డే ఏనాడు స్పందించకపోవడంతో? ఇవన్నీ కల్పిత కథనాలగా బాలీవుడ్ మీడియా తుదిగా పేర్కొంది. ప్రస్తుతం పూజాహెగ్డే తమిళ, హిందీలో కలిపి నాలుగు సినిమాల్లో నటిస్తోంది. వీటిలో దుల్కార్ సల్మాన్ హీరోగా ఓ తెలుగు సినిమా